వీసీలో పాల్గొన్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, సీపీ శ్రీనివాస్, అధికారులు

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

- సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్

పెద్దపల్లి, మే2: పార్లమెంట్ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ సూచించారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై గురువారం న్యూ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకుడు రావీష్ గుప్తా, వ్యయ పరిశీలకుడు సమీర్ నైరంతర్యా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవీఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్సీ, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని సూచించారు. డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సీ విజిల్ యాప్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 55 శాతం ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ పరిధిలో దాదాపు 200కు పైగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా తెలిపారు. ఈవీఎంల రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేస్తామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని,ఈవీఎంల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి డీసీపీ ఎం. చేతన, ఎన్నికల డీటీ ప్రవీణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వర్తించాలి

పెద్దపల్లి కమాన్, మే 2 : పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించాలని, అందుకు పూర్తిగా సన్నద్ధం కావాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుపా సూచించారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సహాయ రిటర్నింగ్ అధికారి బీ గంగయ్య ఆధ్వర్యంలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని రావీష్ గుప్తా గురువారం పరిశీలించారు. ఈనె 13న జరిగే పోలింగ్‌ను విజయవంతం చేసేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదరైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులున్నారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

ఓదెల : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

- ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మితే అరి గోస తప్పదు
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

ఓదెల, మే 2: మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో బుద్ధి చెబితేనే హామీలవుతాయని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. కొలనూర్, ఓదెల, పొత్కపల్లి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఉపాధి హామీ కూలీలు, మత్స్యకారులను కలిసి పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కేసీఆర్ హయాంలో అమలు చేసిన పథకాలను వివరించారు. రైతు రుణ మాఫీ చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ప్రమాణాలు చేస్తున్నాడని విమర్శించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీటీసీ గంట రాములు, దాసరి ఉష, విండో మాజీ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సాహెద్ అలీ, నాయకులు మ్యాడ గోని శ్రీకాంత్, జోంగోని వెంకటేశ్, గుండేటి మధు, బండారి అయిలయ్య, పాకాల సంపత్‌రెడ్డి, మద్దెల నర్సయ్య, రేగుల తిరుపతి, కనికిరెడ్డి సతీశ్, పోలోజు రమేశ్, బోడకుంట నరేశ్, తీర్థాల కుమార్, చింతం మొగిలి, బుద్ది పోశెట్టి, అజార్, మద్దెల శ్రీనివాస్, ఓదెల నరేందర్, బండ నిఖిల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే సంక్షేమం

పెద్దపల్లిరూరల్, మే 2: ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటేనే ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, వైస్ఎంపీపీ ముత్యాల రాజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, మండల కన్వీనర్ మేకల లక్ష్మణ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మెట్టు సమ్మయ్యగౌడ్, కలవేన కుమార్, కలవేన సతీశ్, కలవేన నరేశ్, మల్లయ్య, సుందర్,మహేశ్, మల్లయ్య, రమేశ్, అశోక్, స్వప్న, మంజుల పాల్గొన్నారు.

అబ్బాపూర్‌లో..

జూలపల్లి, మే 2 : అబ్బాపూర్‌లో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఉపాధి హామీ కూలీలను కలిసి కరపత్రాలు అందజేశారు. కారు గుర్తుకు ఓటేసి ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కుమ్మరికుంట ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, మాజీ సర్పంచ్ ఈర్ల మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కరెడ్డి, గ్రామాధ్యక్షుడు నిట్టు కొమురయ్య, నాయకులు పసునూటి శ్రీనివాస్, గాండ్ల చంద్రయ్య, గొడిశెల ధర్మయ్య, బొడిగె లక్ష్మీనారాయణ, అడప లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, మే 2: పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని కోరుతూ ఎంపీపీ నూనేటి సంపత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మీర్జంపేట, కిష్టంపేట, ఇప్పలపల్లిలో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఈజీఎస్ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఎంపీటీసీలు బొల్ల మల్ల కౌసల్య శంకర్, మాదాసి సువర్ణ రాంచంద్రం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కామిడి సంధ్య వెంకట్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నూనేటి కుమార్ యాదవ్, నాయకులు శిలారపు మల్లయ్య, జక్కె రవీందర్, గొడుగు మల్లేశ్, నిదానపురం దేవయ్య, నరెడ్ల సదానందం, బోయిని సదయ్య, సిరికొండ కొమురయ్య, గోపు సతీశ్, ఉయ్యాల ఓదెలు, సదానందం, పుల్లూరి కుమార్, మూల రాజు , మొగిలి తిరుపతి, ఆయా గ్రామాల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్,మే 2: అల్లీపూర్, సుద్దాలతో పాటు పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు కోరారు. ఇందులో బీఆర్ఎస్ నాయకులు రాజమల్లు, మనోజ్ గౌడ్, విశాంత్‌రెడ్డి, వెంకటేశ్, మల్లారెడ్డి, రాజు, వంశీ, సది, బీఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎలిగేడు, మే 2: సుల్తాన్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఉపాధి హామీ కూలీలను కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వారికి మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, తానిపర్తి మోహన్‌రావు, సుధాకర్ రావు, గట్టు రాజయ్య, లక్ష్మణ్, పోచాలు, తిరుపతి, సమ్మయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్సీ కాలనీ వాసులు

కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం..

గోదావరిఖని, మే 2: పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా కొప్పుల ఈశ్వర్ గెలవాలని 11వ డివిజన్ ఎస్సీ కాలనీ ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గోదావరిఖని సంజయ్‌నగర్, రాంనగర్ ఎస్సీ కాలనీల్లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చిలుక ప్రసాద్, కనుకుంట్ల రమేశ్, శ్రీహరి, బొడ్డు రాజేశం, సంపత్, శ్రీకాంత్, సదానందం, కుంటాల అశోక్, నర్సయ్య, పొట్ల మల్లయ్య, చిలుక పోచం, రాజమ్మ, రాయపోసమ్మ, రాజేశ్వరి, రాకేశ్, లక్ష్మి, సాలమ్మ తదితరులున్నారు.

కాంగ్రెస్ గూండాలను కాలమే శిక్షిస్తుంది

- బీఆర్ఎస్ నాయకులు సంయమనం పాటించాలి
- ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

శంకర్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న కొప్పుల ఈశ్వర్

రామగిరి, మే 2: కాంగ్రెస్ గూండాలను కాలమే శిక్షిస్తుందని, అధికారం వచ్చిన ఐదు నెలల్లోనే బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు తెగిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బేగంపేట మాజీ సర్పంచ్ భర్త బుర్ర శంకర్ గౌడ్‌పై బుధవారం ఇద్దరు కాంగ్రెస్ నాయకులు భౌతిక దాడులకు పాల్పడగా, బాధితుడిని గురువారం ఆయన నివాసంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధుతో కలిసి కొప్పుల పరామర్శించారు. దాడి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ నేతలు ఎంతటి దాడులకు తెగించినా బీఆర్ఎస్ కార్యకర్తలు సంయమనం పాటించాలని, మనది దాడుల సంస్కృతి కాదన్నారు. ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారన్నారు. మంథని నియోజక వర్గంలో మళ్లీ అరాచకాలు మొదలయ్యాయని, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి గురైన శంకర్ గౌడ్ ఠాణాలో ఫిర్యాదు చేస్తే అందులో కొన్ని వ్యాఖ్యలు తొలగించాలనీ, తాము చెప్పినట్టే ఫిర్యాదు చేయాలని పోలీసులు హూంకరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, నాయకులు కుమార్ యాదవ్, భాస్కర్, తిరుపతి, దామెర శ్రీనివాస్, లక్ష్మణ్, కుమారస్వామి పాల్గొన్నారు.

కొప్పుల సతీమణి ప్రచారం

ధర్మారం, మే 2: పెద్దపల్లి పార్లమెంటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ఆయన సతీమణి కొప్పుల స్నేహలత గురువారం ధర్మారంలో ప్రచారం చేశారు. శీతల చెరువు గుట్టల వద్ద పనులు చేస్తున్న ఉపాధి కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, స్థానిక ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, నాయకులు నాడెం శ్రీనివాస్, పూస్కూరు జితేందర్ రావు, పూస్కూరు రామారావు, మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత, దేవి నళినీకాంత్, ఐత వెంకటస్వామి, బొడ్డు రాములు, కారుపాకల రాజయ్య, గుజ్జేటి కనక లక్ష్మి, దేవి రేణుక, దేవి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ బస్సుయాత్రను జయప్రదం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ, మే 2 : గోదావరిఖనిలో శుక్రవారం నిర్వహించనున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్రను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మేడి సదయ్య కోరారు. గురువారం ప్రెస్ భవన్‌లో ఆయన మాట్లాడారు. గోదావరిఖనికి సాయంత్రం 8గంటలకు బస్సు యాత్ర చేరుకుంటుందన్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ మండల కిషన్ రెడ్డి, తాళ్ల రాజయ్య, గూడెల్లి రాంచందర్, పులి రాకేశ, దాసరి బాలరాజు, శంకర్, గొడిసెల ఆనంద్, గొడిసెల రవి, నాంపల్లి, శ్రావణ్, పాషా, ఠాకూర్ సింగ్ పాల్గొన్నారు.

ముత్తారం, మే2: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించనున్న రామగుండం రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించేందుకు రామగుండంకు రోడ్ షో ద్వారా ఆయన రానున్నారని తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, విండో, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

పెద్దపల్లి టౌన్, మే 2: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ డబ్బులున్న పారిశ్రామిక వేత్తలకే ఎంపీ టికెట్లు కేటాయించిందని దళిత సంఘం రాష్ట్ర నాయకుడు కంసాల శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లిలోని ఓ హోటల్‌లో గురువారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు దళిత సమాజానికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. నిలకడలేకుండా పార్టీలు మారిన గడ్డం వివేక్ వెంకటస్వామి కుటుంబంలో ముగ్గురికి కాంగ్రెస్ పార్టీ మూడు టికెట్లు కేటాయించి మాదిగ జాతిని అవమానించిందన్నారు. వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ అధిష్ఠానికి రూ. 500 కోట్లు ఇచ్చి టికెట్లు కోనుగొలు చేశాడని ఆరోపించారు. బీజేపీ తో మంద కృష్ణమాదిగ ఎస్సీ రిజర్వేషన్ సాధ్యమని భ్రమపడి అలసిపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలు, నేతకాని, మాదిగ, మాల, ఉప కులాలంతా కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నేతకాని రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, ఐక్యవేదిక కన్వీనర్ ముత్యాల గంగారాం, నాయకులు కూసనపల్లి రవి, మంథని లక్ష్మణ్, అక్కపాక సంపత్, చిలుముల మహేందర్, పెరుక భానేష్, దుర్గం రవి, వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

సుల్తానాబాద్‌రూరల్,మే 2:మండలంలోని రేగడిమద్దికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్ర స్పోర్ట్ ఆథారిటీ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని హెచ్ఎం రాధాస్వామి గురవారం ప్రారంభించారు. పీఈటీ దాసరి రమేశ్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీ కృష్ణమూర్తి, కొలనూర్ పీఈటీ ప్రణయ్, పంచాయతీ కార్యదర్శులు లలిత, సతీశ్ పాల్గొన్నారు.

ఆర్జీ-2లో 127 శాతం బొగ్గు ఉత్పత్తి

యైటింక్లయిన్‌కాలనీ, మే 2: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ, భూగర్భగనుల్లో ఏప్రిల్‌లో 6,38,4వందల టన్నుల లక్ష్యాయానికి గాను 8,10,700 టన్నుల బొగ్గును వెలికి తీసి 127శాతం సాధించిందని ఏరియా జీఎం ఎల్.వీ సూర్యనారాయణ ఒక ప్రకటనలో వెల్లడించారు.

రేపు ఇసుక బహిరంగ వేలం

ముత్తారం, మే 2: ఖమ్మంపల్లి శివారులోని తాడిచెర్లకు వెళ్లే బ్రిడ్జి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 60 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను శనివారం ఉదయం 11. 30 గంటలకు వేలం వేయనున్నట్లు గిర్దావర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ. 5వేల ధరావత్ చెల్లించాలని పేర్కొనారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-AII

NAME CHANGE

★Muthyala Himesh Chandra Reddy, S/o. Muthyala Sripal Reddy, H.No. 10-399, Yellareddypet Proper & Mandal Rajanna Sircilla Dist. My Son Name was changed as Muthyala Sree Saketh reddy S/o. Muthyala Sripal Reddy.
NTK-311298

CHANGE OF NAME

★I, ADUMYAKALA NITHIN S/o. ADUMYAKALA LAXMIRAJAM, R/o. 3-63, FAZIL NAGAR, VEMULAWADA, RAJANNA SIRCILLA, TS. Changed My Name As ADUMYAKALA NITHIN YADAV S/o. ADUMYAKALA LAXMAN
NT-334252

★I, KOREPU MANJULA W/o. KOREPU SRIDHAR, R/o. 2-17, HANUMANJIPET, V/o. VEMULAWADA RURAL, RAJANNA SIRICILLA, TS. Changed My Minor Daughter Name' From KOREPU SMARANI to KOREPU MANISHA
NT-334252

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

'పది' ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

10 జీపీఏ సాధించిన విద్యార్థులతో చైర్మన్ నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్,మే 2: ఎస్సెస్సీ ఫలితాల్లో అల్ఫోర్స్ మరోసారి చరిత్ర సృష్టించారని విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు 12 మంది 10 జీపీఏ సాధించగా, వారిని పాఠశాల ఆవరణలో గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడారు. అల్ఫోర్స్ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు నాణ్యమైన విద్యా బోధన చేస్తున్నామని వివరించారు. ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు ముందు వరుసలో ఉంటున్నారన్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎస్సెస్సీ టాపర్లకు అభినందన

ఓదెల, మే 2: కొలనూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎస్సెస్సీ ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. ఈ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నిట్టూరి యేసుదాస్, పంచాయతీ కార్యదర్శి మహేందర్‌రెడ్డి, ఏఎపీసీ చైర్ పర్సన్ సుమలత, పీఈటీ ప్రణయ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ప్రేరణ శిక్షణకు విద్యార్థుల ఎంపిక

మహమ్మద్ అలీ రిషన్

అభిజ్ఞ

పెద్దపల్లి కమాన్/ ఓదెల, మే 2: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమానికి జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 13 నుంచి 17 వరకు గుజరాత్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానిక ఎస్కార్ట్ టీచర్‌తో కలిసి హాజరు కానున్నారు. గత నెల 10న పెద్దపల్లి జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి ప్రేరణ పోటీలో బాలుర విభాగంలో అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మహమ్మద్ అలీ రిషన్, బాలికల విభాగంలో ఓదెల మోడల్ స్కూల్ విద్యార్థి పరిశే అభిజ్ఞ ఎంపికయ్యారు. వీరితో పాటు ఓదెల మోడల్ స్కూల్ బాటనీ లెక్చరర్ సుజాత ఎస్కార్ట్‌గా మే 9న గుజరాత్‌కు బయలుదేరనున్నారు. వివిధ అంశాలపై వారం పాటు శిక్షణ ఇస్తారు. ఇలాంటి జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటిసారి. జిల్లా నుంచి జాతీయ స్థాయికి విద్యార్థులు ఎంపిక కావడంపై డీఈవో డీ మాధవి హర్షం వ్యక్తం చేశారు.

దేవుళ్ల పేరిట ఓట్లడుగుతున్న బీజేపీ

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంథని, మే 2: దేవుళ్ల పేరిట బీజేపీ ప్రభుత్వం ఓట్లడిగే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంథనిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, సినీ నిర్మాత బండ్ల గణేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేసే ఆలోచన చేస్తున్నదన్నారు. సినీ నిర్మాత బండ్ల గణేశ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎంతో సేవ చేసిందని, ఎన్నో ప్రాజెక్ట్ లు కట్టిందని, గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమన్నారు.

యాదవుల మధ్య చిచ్చు పెట్టేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే కుట్ర

- గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతియాదవ్

పెద్దపల్లి టౌన్, మే 2 : పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు యాదవుల మధ్య చిచ్చుపెట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, వాటిని విరమించుకోకుంటే యాదవులు తగిన సమయంలో బుద్ధి చెప్తారని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ హెచ్చరించారు. గురువారం పెద్దపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశంతో ఎమ్మెల్యే తనపై అసత్యపు ఆరోపణలు చేయించారని, ఇది సరికాదని హితవుపలికారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.50 లక్షల మంది గొర్రెల పథకం లబ్ధిదారులకు రూ.రెండు లక్షల నగదు బదిలీని ఎప్పుడు చేస్తారని, రుణమాఫీ రాగానే నగదు బదిలీకి సీఎం రేవంత్‌రెడ్డితో తేదీని ప్రకటించే దమ్ముందా? అని ప్రశ్నించారు. అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే ఎమ్మెల్యే వ్యక్తిగతంగా దాడులు చేయిస్తున్నారని, యాదవుల మధ్య చిచ్చులు పెడుతున్నారని, అవమానపర్చుతున్నారని, అవహేళన చేస్తున్నారని